క్లుప్తంగా

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు



అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న దృశ్యం

మందస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్నటువంటి వలంటీర్ పోస్టులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థులకు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు పలు ప్రశ్నలు అడిగారు. బాలిగాం, పొత్తంగి, సువర్ణాపురం పంచాయతీల నుంచి నాలుగు పోస్టులకు నలుగురు అభ్యర్థులు హాజరయ్యారు.

నెహ్రూ పార్కుకు గేటు ఏర్పాటు



గేటు పరిశీలిస్తున్న చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి నెహ్రూ పార్క్ (ముత్యాలమ్మ కోనేరు)కు బుధవారం ప్రవేశ గేటును ఏర్పాటు చేశారు. పార్క్ మరమ్మతుల్లో భాగంగా మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.5 లక్షల కేటాయించి ప్రవేశ గేటు, ప్రహరీ గోడ, గోడపై ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, ఏఈ అవినాష్‌లు పరిశీలించారు.

ఉపాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి



కృష్ణారెడ్డికి అభినందనలు తెలుపుతున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడిగా ఆశి కృష్ణారెడ్డిని నియమించారు. దీంతో ఆయనను స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

తాగునీటికి పెద్దపీట



తాగునీటి సరఫరాను ప్రారంభిస్తున్న సర్పంచ్ సంతోష్

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యానికి పెద్దపీట వేస్తున్నామని సర్పంచ్ సంతోష్ మండలా అన్నారు. మండలంలోని కొళిగాంలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయి పథకం ద్వారా తాగునీటి సరఫరాను బుధవారం ప్రారంభించారు. ఇప్పటివరకు తాగునీటికి కటకటలాడుతున్న ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణ మండలా, గండో మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల పరిశీలన



ఆక్రమణలు పరిశీలిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి మెయిన్ రోడ్డు నుంచి హడ్కో కాలనీకి వెళ్లే రహదారిని ఒక వ్యక్తి ఆక్రమించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, వంశధార శాఖల అధికారులు బుధవారం స్పందించారు. ఆర్ఐ శివరామకృష్ణ, వంశధార ఏఈ శోభన్‌బాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వ స్థలం గుర్తింపు కోసం జిల్లా సర్వేయర్‌తో సర్వే చేసేవరకు అక్కడ ఎటువంటి నిర్మాణాలు జరగకూడదని స్పష్టం చేశారు. వారితో పాటు సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వీఆర్వోలు పేడాడ అఖిల్, నర్సింహులు, సర్వేయర్ సుమలత, సునీల్ ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న దువ్వాడ వాణి, కృపారాణిలు

సంతబొమ్మాళి: మండలంలోని జగన్నాథపురం గ్రామానికి రాకపోకలు సాగించడానికి రూ.30 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణ పనులకు వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణిలు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జన్నాయకులు, డైరెక్టర్ పి.రవికుమార్ రెడ్డి, సర్పంచ్ రాములమ్మ, ఎంపీటీసీ సవర రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు అప్పారావు, సుగ్గు రామిరెడ్డి, జీరు బాబురావు, బి.మోహన్‌రెడ్డి, సురాడ వెంకటేష్ పాల్గొన్నారు.

● పెన్షన్ కానుక.. ఊరూరా వేడుక



టెక్కలి: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దువ్వాడ వాణి, కిల్లి కృపారాణి తదితరులు



నందిగాం: కొత్త పింఛన్లు అందజేస్తున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి తదితరులు



కవిటిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు



సోంపేట: పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు



పలాస: అల్లుకోలలో పింఛన్లు అందజేస్తున్న దృశ్యం



సోంపేట: గొల్లవూరులో రామయ్యకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ జ్యోతి



సోంపేటలో ఆదమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శిరీష



సంతబొమ్మాళి: పింఛన్లు అందజేస్తున్న జగన్నాయకులు

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో పింఛన్ రూ.3 వేలకు పెంపు కార్యక్రమాలను బుధవారం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. నిరంతరం ప్రజల మేలు కోసం తపిస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పెంచిన పింఛన్ డబ్బులు అందుతుండడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

గాలికుంటుపై అప్రమత్తత అవసరం



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారులు

మందస: రైతులు, పశు యజమానులు గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్ గుసిరి వెంకటరావులు సూచించారు. మండలంలోని మూలిపాడులో బుధవారం జరిగిన శిబిరంలో వారు మాట్లాడుతూ వ్యాధి ప్రమాదకరమైనదని, పశువులకు తప్పక టీకాలు వేయించాలన్నారు. ప్రభుత్వం పశువుల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని, దీనిలో భాగంగా ఈనెల 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించి, చికిత్స చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మందస, హరిపురం పశు వైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి, వైఎస్సార్‌సీపీ నాయకులు దడ్డ కిరణ్‌కుమార్, బొందల ధనుంజయ, పిట్ట భీమారావు, గుసిరి నాగేశ్వరరావు, టెంక నవీన్, పిట్ట కృష్ణ, తెలుకల నాగేశ్వరరావు, దట్టి కోదండరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు పంచాయతీ రామయ్యపేట గ్రామంలో టెక్కలి వెటర్నరీ డీడీ జయరాజ్, ఏడీ మంద లోకనాథం పర్యవేక్షణలో 146 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు.

సద్వినియోగం చేసుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ సూచించారు. మండలంలోని అక్కుపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఈవోపీఆర్డీ డి.తిరుమలరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం నరేంద్రమోదీ 17 సంక్షేమ పథకాలను ప్రజలు అందిస్తున్నారని, వాటిని పొందేందుకు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నిరుపేదలకు ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం కె.జాంభవతి, లండ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

- దువ్వాడ వాణి
- టెక్కలిలో గడప గడపకూ మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి గ్రామ సచివాలయం–5 పరిధి మండాపాలం కాలనీతో పాటు మరికొన్ని వీధుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకప్పుడు సంక్షేమ పథకాలు కావాలంటే రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వెల్లడించారు. ఇటువంటి సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కార్యక్రమంలో డాక్టర్ దువ్వాడ హైందవి, ఎంపీటీసీ పి.హేమలత, వార్డు సభ్యులు పి.రమణబాబు, పింకి ప్రధానో, టి.లోకేశ్వర్రావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, గంతాయత్ తదితరులు పాల్గొన్నారు.

సంత వేలంపాట రేపు

కోటబొమ్మాళి: ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధి గాంచిన కోటబొమ్మాళి మండలంలోని నారాయణవలస వారపు సంత వేలంపాటను ఈనెల 5వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.వణేంద్రకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ 5వ వార్డు కంద్రవీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం మహిళా సంఘం సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తోందని తెలియజేశారు. పథకాల్లో ఎక్కువ శాతం మహిళల కోసం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం జానకిరామారావు, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వైఎస్సార్‌సీపీ నేత పరపటి కోటి, సీవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షతలు



కాశీబుగ్గ: అక్షతలు పంపిణీ చేస్తున్న విజయ్ తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బూర్జపాడు పంచాయతీలో వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటికీ అయోధ్య రాముని అక్షతలను మంగళవారం పంపిణీ చేశారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళాల మధ్య ఊరేగించి ప్రజలకు అక్షతలు, రాముని ఫొటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 17వ వార్డులో అయోధ్య శ్రీరాముని అక్షతల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి హిందువు చిరకాల స్వప్నమైన అయోధ్య రామాలయం నుంచి అక్షతలు పంపిణీ గొప్ప విషయమన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్, సిబ్బంది

టెక్కలి: గత నెలలో చెన్నైలో నిర్వహించిన సౌత్ జోన్ యూనివర్సిటీ క్రీడా పోటీల్లో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఫుట్‌బాల్ విభాగంలో ప్రతిభ చూపినట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులు జి.సునీల్‌కుమార్, ప్రవీన్‌పాత్రో, డి.వంశీ, జి.బాలరాజు తదితరులను బుధవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ కన్వీనర్ పి.వి.మురళీధర్, పీడీలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజేశ్వరి పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలి

టెక్కలి: ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక ప్రయోజన పథకాలతో ప్రతీ కుటుంబం జీవన ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని సెర్ప్‌కు చెందిన లైవ్‌లీ హుడ్ డైరెక్టర్లు(జీవనోపాధి) పద్మావతి, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు సూచించారు. మండలంలోని పీఎంఈజీపీ యూనిట్లును బృందం సభ్యులు బుధవారం పరిశీలించారు. ఒక్కో యూనిట్ ద్వారా ఆయా యజమానులు లబ్ధి పొందడంతో పాటు మరికొంత మందికి జీవనోపాధి కల్పించవచ్చునన్నారు. వీరితో పాటు సెర్ప్ డీపీఎం సన్యాసిరావు, ఐకేపీ ఏసీ శ్రీరాములు, కొండా, ఏపీఎం నారాయణరావు, సిబ్బంది వరదరాజులు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వాల కృషి

సంతబొమ్మాళి: మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని జిల్లా సెర్ప్ డైరెక్టర్ పద్మావతి అన్నారు. మండలంలోని వడ్డితాండ్ర, దండుగోపాలపురం గ్రామాల్లో ఆమె సందర్శించారు. పెరటి కోళ్ల, సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులతో మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయం

సావిత్రీబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో సావిత్రీబాయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా పనిచేస్తూ బాలికల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలను నిర్మించిన మహోన్నతురాలు అని కొనియాడారు. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం రూరల్: హిందీలో సావిత్రీబాయి అక్షరాకృతిలో ఏర్పడి నివాళులర్పిస్తున్న కొళిగాం విద్యార్థులు



మందస: సావిత్రీబాయి పూలే వేషధారణలో విద్యార్థిని కుసుమ



కవిటి: ఎమ్మార్సీ కార్యాలయంలో సావిత్రీబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



నందిగాం ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



సోంపేట: చిల్డ్రన్స్ పార్క్‌లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న బీసీ సంఘం ప్రతినిధులు



కాశీబుగ్గ: బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డొంకూరు ఉపాధ్యాయ సిబ్బంది



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధ్యాపకులు



కంచిలి: సావిత్రీబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఈవోలు శివరాంప్రసాద్, చిట్టిబాబు



మందస: సొండిపూడిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



టెక్కలి: సీతాపురం పాఠశాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు